కర్నూలు | నంద్యాల
వార్త
14 డిసెంబర్ , 2023 గురువారం పేజీలు 4

# దుల్హన్ పథకం, రంజాన్ తోఫా ముస్లింలకు మళ్లీ అందిస్తాం : టీజీ భరత్

## - టిడిపి వస్తే ముస్లింల పథకాలన్ని తిరిగి వస్తాయి



**కర్నూలు న్యూసిటి, డిసెంబరు 13, ప్రభాతవార్త:** తెలుగుదేశం ప్రభుత్వం రాగానే ముస్లింల కోసం పెట్టిన పథ కాలన్ని తిరిగి వస్తాయని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ టీజీ భరత్ అన్నారు. నగరంలో 10వ వార్డు పరిధిలోని గుమ్మజ్ ప్రాంతంలో ఆయన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టారు. వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకు న్నారు. వచ్చేఎన్నికల్లో టిడిపికి ఓటువేసి గెలిపించాలని కోరారు. టిడిపి ప్రభుత్వంలో దుల్హన్ పథకం ముస్లింలకు ఒక వరంలా ఉండేదని రంజాన్ పండువస్తే ముస్లిం సోదరులకు పండుగ చేసుకునేందుకు రంజాన్ తోఫా ఇచ్చేవారని ఇప్పుడు అదిలేదన్నారు. టిడిపి వస్తే మళ్లీ రంజాన్ తోఫా వస్తుందని తెలిపారు. కులం, మతం కాకుండా మంచి వ్యక్తిని చూసి ఓటు వేయాలని ఆయన కోరారు. ఈసందర్భంగా ప్రజలు పెరిగిపోయిన నిత్యావసర వస్తువుల ధరలతో ఇబ్బందులు పడుతున్నామని టీజీ భరత్‌తో మొరపెట్టుకున్నారు. అర్హతా ఉన్నా పెన్షన్ రావడం లేదన్నారు. నగరంలో ఏ వీధికి వెళ్లినా ప్రజలు ఇవే సమస్యలు చెబుతున్నారని ఆయన వారితో చెప్పారు. తాను గెలిచిన వెంటనే సమస్యలు పరిష్కారిస్తానని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో నేతలు జియా, సల్మాన్, మొహబూబ్‌ఖాన్, రఫీక్ అహమ్మద్, ఫెరోజ్‌ఖాన్, అజామ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కుల రాజకీయం చేయొద్దు

### - బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం - మాజీ ఎమ్మెల్యే బీసీ



**అవుకు, డిసెంబర్13, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలో బుధవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్య త్తుకు గ్యారెంటీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కుల రాజకీయాలు చేస్తు న్నారని ఆయన మండిపడ్డారు. కాపుల కోసం కమ్యూనిటీహాల్ నిర్మిస్తున్నట్లు ఆయన తెలి యజేశారు. కేవలం ఓట్ల కోసం ఈ కమ్యూనిటీ హాల్‌ను నిర్మిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. అన్ని కులాలకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా వెల్లడించారు. అదే విధంగా అవుకు పట్టణంలో భూపంపిణీ కార్యక్రమంలో ఎకరాకు రూ.15వేలు నుండిరూ.30 వేల వరకు వసూళ్లు చేశారని..

2లో

# కోడుమూరు అసెంబ్లీ గడ్డపై ఏజెండా.. ఎగిరేనో...!

**ఎన్నికల సమయం దగ్గర పడుతున్నకొద్దీ ప్రధాన పార్టీలు రాజకీయ సమరానికి అంతా సర్వం సిద్దం చేసుకుంటున్నాయి. ఈ ఎన్నికలను ఇరు పార్టీలు సవాళ్లకు ప్రతి సవాళ్లుగా తీసుకుంటున్నాయి. ఒక పక్క అధికార వైస్సార్ కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో మరో సారీ ప్రతిపక్ష పార్టీని చిత్తుగా ఓడించి మరో మారు అధికారం చేపట్టాలనే దిశగా ఆపార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వై నాట్ 175 అనే నినాదంతో ఎన్నికల సమరానికి సమాయత్తం అవుతున్న విషయం తెలిసిందే. ఈ నినాదంలో భాగంగానే వైకాపా పార్టీ గెలుపు గుర్రాల కోసం జల్లెడ పడుతోంది. ఈ దశలోనే ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుతో పాటు జనసేన పార్టీతో కలిసి గత నాలున్నర ఏళ్లలో వైకాపా పార్టీ వైపల్యాలను ప్రజా క్షేత్రంలో ఎత్తి చూపుతూ..వాటినే అస్త్రాలుగా మలుచుకుంటున్నారు. ఇలా వైకాపా,తెలుగు దేశం పార్టీలు వచ్చే ఎన్నికల్లో నువ్వా.. నేనా అనే రీతిలో రాజకీయ పోరును సాగించేందుకు సర్వం సిద్దం చేసుకుంటున్నాయి.**

- అధినేతలకు గురి అంతా ఇక్కడే
- వైకాపా,టీడీపీ ఆశావాహులపై విశ్లేషణ
- నాలుగు దశాబ్దాల బాబు కల ఈ సారైనా.. ఫలించేనా...!
- టీడీపీ అధినేతల మదిలో కిరణ్మయి..!





**కోడుమూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** ఇది ఇలా ఉండగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఈ రాజకీయ హోరులో ఇరు పార్టీలకు కోడుమూరు అసెంబ్లీ ఎస్సీ రిజర్వుడు స్థానంపైనే అధినేతలు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తున్నారని తెలుస్తోంది. నాడు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న కోడుమూరు అసెంబ్లీ స్థానం నేడు వైస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా మారిన విషయం తెలిసిందే. అందుకే ఈ సారీ కూడా కోడుమూరు అసెంబ్లీ స్థానంపై మరో మారు విజయం సాధించి హ్యాట్రిక్ సాధించాలనే ఆలోచనతో వైకాపా అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన మోహన్‌రెడ్డి కోడుమూరునే టార్గెట్ చేసుకున్నట్లు సర్వత్రవ్యక్తం అవుతోంది. ఆ అంచనాలను టార్గెట్ చేసుకుంటూ ఈ సారి కోడుమూరు అసెంబ్లీ స్థానంపై పసుపు జెండాను ఎగుర వేస్తామని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర పర్యటనల్లో భాగంగా కోడుమూరుకు వచ్చిన సందర్భంగా సవాలు విషయం తెలిసిందే. గత 1985లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రమే ఇక్కడ టీడీపీ పాగా వేయగ లిగింది. అప్పటి నుంచి నాటి ఎన్నికల వరకు ఇక్కడ టీడీపీ పార్టీ నిలదొక్కుకోవడం లేదనే చెప్పాలి. అందుకే ఈ సారి జరిగే ఎన్నికల్లో కోడుమూరు అసెంబ్లీ స్థానంకు టీడీపీ అధిష్టానం మహిళలకు కేటాయించే యోచనలో ఉందని ఆ పార్టీలోని కీలక నేతలు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నట్లు వెల్లడైంది. ఈ మేరకు కర్నూలు జిల్లా స్థాయిలోని టీడీపీ సిని యర్ నేతలు కూడా ఇదే అభిప్రా యన్ని అధిష్టానం దృష్టికి తీసుకుపోయినట్లు సమాచారం.

**ఆశావాహులపై విశ్లేషణలు :** కోడుమూరు అసెంబ్లీ స్థానంకు ప్రస్తుతం వైకాపా పార్టీ నుంచి డాక్టర్ జరదొడ్డి సుధాకర్ ప్రాతినిధ్యం వహి స్తుండగా ఇదే స్థానం నుంచి వైకాపా పార్టీకి..

2లో

## పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి



**బేతంచెర్ల, డిసెంబర్13, ప్రభాతవార్త:** స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నూతన భవనంతోపాటు మరమ్మ తులు చేపట్టిన భవనాలను నంద్యాల జిల్లా ఎస్పీ రఘు వీర్‌రెడ్డి బుధవారం సందర్శించారు. కొత్తగా నిర్మించిన భవనాన్ని కుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు చేయడం జరిగింది. అలాగే పాత భవనానికి చేపట్టిన మరమ్మ తులను పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ ఆవరణం లోని వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను పరిశీలించారు. వాటి కేసుల వివరాలను అడిగి తెలుసుకుని వేలంపాట నిర్వహించాలని సీఐ ప్రీతమ్‌రెడ్డికి సూచించడం జరిగింది. అలాగే స్టేషన్ ఆవరణంలో పచ్చదనాన్ని ఇలాగే కొనసాగించాలని అధికారులకు సూచించారు. ఆయనతో పాటు సీఐ ప్రీతమ్‌రెడ్డి, ఎస్ఐ శివశంకర్ నాయక్‌లు ఉన్నారు.

## మహానందీశ్వరుని హుండి.. ఆదాయం లెక్కింపు

**మహానంది, డిసెంబరు 13, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రమైన మహానందీశ్వరుని హుండి లెక్కింపు ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి అధ్వర్యంలో లెక్కింపు బుధవారం నిర్వహించారు. అందులో భాగంగా ఉభయ దేవాలయాల నుండి రూ.58,35,572లు, అన్నప్రసాదాల ద్వారా రూ.69,050లు, గో సంరక్షణ ద్వారా రూ.29,501లు మొత్తం రూ.59,34,123లు వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈఆదాయం 43 రోజుల్లో వచ్చినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గంగిశెట్టి మల్లిఖార్జున నంద్యాల డివిజన్ ఇన్‌స్పెక్టర్ శశికుమార్, ఏఈఓ మధు, టెంపుల్ సూపరింటెండెంట్ ఓ వెంకటేశ్వర్లు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు నాగభూషణం, చంద్రశేఖర్‌రెడ్డి, భ్రమరాంబికా సేవా సమితి సేవకులు, తిరుమల బాలాజీ సేవా సమితి సేవకులు పాల్గొన్నారు.



# పదర..పదర...పదరా... అభివృద్దికి 'అడుగు'లేస్తు పదరా..!

- డోన్ అభివృద్ది రాష్ట్రానికే ఓ రోల్‌మోడల్...
- జనంను అడిగిచూడు బుగ్గన మార్కేంటో...
- చేయాలన్న తలంపు ఉంటే ఏదైనా సాధ్యమే...
- రూ.అరకోటి బస్టాండ్ ముఖద్వారం ప్రారంభం
- కేంద్రీయవిద్యాలయ తాత్కాలిక భవనాల పరిశీలన
- తుదిదశకు చేరిన కూరగాయల మార్కెట్
- ఐటిఐలో జరుగుతున్న అద్బుతమైన అభివృద్ది
- అబివృద్ది పనులను నడుస్తూ .. పరిశీలించిన 'బుగ్గన'

**డోన్ నియోజకవర్గంలో అభివృద్ది పరుగులు పెడుతోంది. ఒకటికాదు... రెండు కాదు... ఏకంగా డోన్ నియోజకవర్గ చరిత్రలోనే ఎన్నడూ లేనంతగా సుమారు రూ.2700కోట్ల అభివృద్ది పనులు యుద్దప్రాతిపదికన శరవేగంగా జరిగిపోతున్నాయి. నెలనెలకు జరుగుతున్న అభివృద్ది పనుల్లో మారుతున్న మార్పులను కళ్ళకు కట్టినట్లు కన్పిస్తున్నాయి. దీనకంతటికి కారణం కేవలం అభివృద్ది పనులకోసం నిదులను మంజూరు చేసి చేతులు దులుపుకోవడమే కాదు...వాటిని అనునిత్యం మానిటరింగ్ చేస్తూ... ప్రతి 30రోజులకు ఒకసారి పనిగట్టుకుని మరీ మన సొంత ఇంటి పనులను పర్యవేక్షించినట్లుగా పనులను పరిశీలించడం. పరిశీలినకు వచ్చిన ప్రతిసారి ఏమేరకు అభివృద్దిలో పురోగతి జరిగిందో సంబందిత అధికారులతోపాటు, కాంట్రాక్టర్‌ను, సూపర్‌వైజర్లను ఏకం చేసి చర్చించి పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించడంతోనే ఇంతటి పనులు శరవేగంగా జరిగిపోతున్నాయి... దీనికంతటికి కర్త... కర్మ... క్రియ...ఎవరంటే ఒకే మాటలో రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజారెడ్డియే అని చెప్పకతప్పదు...**

2లో



**డోన్, డిసెంబరు 13, ప్రభాతవార్త** అభివృద్ది పనులను దగ్గరుండి మరీ పర్యవేక్షించడం మొదలు ప్రతిరోజు చేయాల్సిన పనులగురించి సంబందిత బాద్యులకు టార్గెట్ కేటాయిస్తూ సైతం తన పంథాను ముందుకు సాగిస్తున్నారు. అభివృద్దిలో పాలుపంచుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు కదలాలంటూ ఆయన ప్రజలకు సైతం పదర.. పదర.. పదరా... అభివృద్దిలో అడుగులేస్తూ ముందుకువేస్తూ పదరా అని జనానికి పిలుపునిస్తున్నారు. పూర్తిచేసుకున్న పలు అభివృద్ది పనులను ప్రారంబించిన మంత్రి బుగ్గన తుదిదశకు చేరిన పనులను సైతం పాదయాత్రచేస్తూ డోన్ పట్టణంలో బుదవారం మంత్రి బుగ్గన కలియతిరిగారు.

**బస్టాండ్ రూ.46లక్షల ముఖద్వారం ప్రారంభం:** పట్టణంలోని కొత్తబస్టాండ్‌కు మూడుచోట్ల ఆదునిక పద్దతిలో రూ.46లక్షలతో నిర్మించిన స్వాగత ముఖద్వారాలను మంత్రి బుగ్గనతోపాటు, జడ్పీ ఛైర్మన్ పాపిరెడ్డిలు ప్రారంభించారు. కార్లు, జీపులు, ప్రత్యేక వాహనాల్లో వెల్లేవారితోపాటు బస్సు ప్రయాణం చేసేవారికి సైతం ఒక గౌరవం వుండాలి... బస్టాండ్‌కు వచ్చి..



## గురిపెడితే.. మెడికల్ దుఖాణాలపై దాడులే...!?

- : అనధికారికంగా ఉన్న దుఖాణాల వైపు కన్నెతిచూడని డ్రగ్ ఇన్‌స్పెక్టర్
- : డ్రగ్ మాఫియాకు నిలయంగా మారిన ఆత్మకూరు
- : బిల్లులు లేని మెడికల్ షాఫ్‌లపై నామమాత్రం దాడులేనా
- : ఆత్మకూరు డివిజన్ పరిధిలో విచ్చలవిడిగా మెడిసిన్ మాఫియా

**ఆత్మకూరు డిసెంబర్13, ప్రభాతవార్త:** మత్తుకు అలవాటు పడి.. యువత డ్రగ్ మాపియా రోజు రోజుకు మితి మీరి పోతుంది. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ నామమాత్రంగానే దాడులు కొనసాగి స్తున్నారు. ఆత్మకూరు డివిజన్ పరిధిలో విచ్చలవిడిగా మెడిషిన్ మాఫియా జరుగుతున్న అటూ వైపు కన్నెత్తిచూడరు. కేవలం నాయ కుడు చెప్పిన దుఖాణాలపైనే దాడులు చేసిన మౌనంగా వెళ్లే విదంగా అధికారుల తీరు మారడం లేదు. రాజకీయంగా, ఆర్థికంగా గురి పెడితే మెడికల్ షాఫ్‌లపై దాడులు జరగాల్సిందే. బిల్లులు లేకుండా మెడిషిన్ అమ్మకాలు జోరుగా జరుగుతున్న వాటివైపు తిరిగి చూడని అధికారులు నాయ కుడి నుంచి పోన్‌కాల వచ్చిందంటే ఎంతో దూరంలో ఉన్న క్షణాలో వచ్చి వాలిపోతారు. అనాధికారికంగా ఉన్న మెడికల్ షాప్‌లు ఆత్మకూరు ప్రాంతంలో ఎన్నో ఉన్నప్పటికి వాటిపైన నామమాత్రపు చర్యలు తీసుకోవడం విశేషం. ప్రస్తుతం మెడికల్ షాప్‌లలో జరుగుతున్న డ్రగ్ మాఫియాపై అధికారులు ఎందుకు మౌనం ఉన్నారో అర్థం కావడం లేదు. ప్రతి మెడికల్ షాప్‌లో ఈ పాస్ మిషన్ బిల్లు చెల్లించాల్సి ఉంది. కొన్ని షాప్‌లలో ఎలాంటి బిల్లులు ఇవ్వకుండానే జీరో వ్యాపార ంను కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఆత్మకూరు ప్రాంతంలో 63కు పైగా మెడికల్ దుఖాణాలు ఉన్నప్పటికి గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు వైద్యులు వ్రాసించే మందుల బిల్లు లేకపోయిన కొన్ని దుఖాణాలలో తెల్లపేపరుపై వచ్చే బిల్లులకే ప్రాధాన్యత అధికంగా ఇస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్ రంగంలో మెడిషిన మాఫియాపై జరుగుతున్న దోపిడిని అధికార పార్టీకి చెందిన కొందరు వ్యాపారులు తోటి వ్యాపారులను గురి పెట్టి అనవసరంగా దాడులు చేపించడం విడ్డురంగా ఉంది. కేవలం కొన్ని దుఖాణాలోనే ఈ పాసు మిషన్ ద్వార జిఎస్‌టి బిల్లులు ఇస్తున్నారే తప్పా మరి కొన్ని చోట్ల అసలు బిల్లుల ఊసలేదని చెప్పవచ్చు. ఆత్మకూరు ప్రాంతంలో జరిగే మెడిషిన్ మాపియాపై అడ్డుకట్ట వేసే విదంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూద్దాం.

# జగన్ పార్టీకి సింగిల్ డిజిటే..!

## - ఓటమి భయంతో అభ్యర్థులను మార్చుతున్న జగన్‌రెడ్డి



**కర్నూలు న్యూసిటి, డిసెంబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నర సంవత్సరాల పాలనలో ప్రజలను ఎన్నో ఇబ్బందులకు గురిచేసినందున ప్రజల్లో తనపై నమ్మకం సన్నగిల్లింది. రానున్న ఎన్నికల్లో ఖచ్చితంగా ఓడిపో తామన్న భయంతో ప్రజల దృష్టిని మరల్చాలని జగన్‌రెడ్డి అభ్యర్థులను మార్చడం, నియోజకవర్గాలను మార్చడం, బిసిల జపం చేయడం వంటి కొత్త నాటకాలకు తెరతీశారని కర్నూలు పార్లమెంటు టీడిపి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బిటి నాయుడు పేర్కొన్నారు. బుధవారం పత్రికల వారితో మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్క అవకాశం అని మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన తరువాత దగాకోరు, అవినీతి అక్రమాలతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించి దివాళాతీయించారని పేర్కొన్నారు. మంగళగిరిలో గెలుస్తారని తెలిసినప్పుడు సీటు రెడ్డి సామాజికవర్గం వారికిచ్చిన జగన్ ఇప్పుడు ఓడిపోతామని తెలిసి బిసిలకు ఇచ్చేందుకు నిర్ణయించారని ఇది బిసిల పట్ల జగన్‌కున్న కపటప్రేమకు నిదర్శనం అన్నారు. జగన్ మంత్రుల స్థానా లను మార్చుతున్నారంటే శాఖపరంగా వారు విఫలమ య్యారని చెప్పకనే చెప్పారు. 108 నియోజకవర్గాల గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ వారిని ఘోరంగా తిరస్కరించి టిడిపి వారిని గెలిపించారంటే వారి పాలన ఎంత ఉందో తేటతెల్లమయిందన్నారు. బిసిలను అణగదొక్కిన జగన్ ప్రస్తుతం బిసిల జపం పట్టారని, నీవు ఎన్ని కాకమ్మ కబుర్లు, కళ్ళబొల్లి మాటలు చెప్పినా నీ మోసపూరితమైన మాటలను బిసి ప్రజానీకం నమ్మరన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. మొదటి నుండి తెలుగుదేశం పార్టీకి బిసిల అండదండలున్నాయని తెలుగుదేశం పార్టీ అంటే బిసిల పార్టీ అనే సత్యాన్ని గ్రహించి నీవు ఇప్పుడు బిసిలను మోసగించి మరోసారి అధికారంలోకి రావాలనే ఉద్దేశ్యంతో జగన్ బిసిల జపం చేస్తున్నారని విమర్శించారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని జగన్‌కు సింగిల్ డిజిటేనని తన పీకే కూడ తేల్చిచెప్పారన్నారు.

## మండలంలో కేంద్ర కరువు బృందం పర్యటన



2లో

**ఆస్పరి, డిసెంబరు 13, ప్రభాతవార్త** జిల్లాలో కరువు పరిస్థితులపై అధ్యాయం చేసేందుకు కేంద్రం నుండి వచ్చిన కరువు బృందం మండల పరిధిలోని బిల్లేకల్లు, చిరుమాన్‌దొడ్డి గ్రామాలలోని పంటపొలాలను బుధవారం పరిశీలించి స్థానిక రైతులతో మాట్లాడి పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎండిపోయిన పంట పొలాలను, నెర్రలు చీలిన భూమిని చూసి కరువు బృందం అధికారులు చలించిపోయారు. కేంద్ర కరువు బృందం సభ్యులు నీతి అయోగ్ సీనియర్ రీసర్చ్ ఆఫీసర్ అనురాధ బట్నా, జలశక్తి మంత్రిత్వ శాఖ తాగునీరు, పారిశుద్ధ్య విభాగం అసిస్టెంట్ అడ్వైజర్ సంతోష్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫుడ్ అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ అండర్ సెక్రటరీ సంగీత్‌కుమార్‌లు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా బిల్లేకల్లు గ్రామంలో ఏర్పాటు చేసిన రైతులతో ముఖాముఖీ కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాలను రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించిందన్నారు. కేంద్ర బృందం అధికారులు రైతులకు తగిన న్యాయం చేయాలని కోరారు. కర్నూలు జిల్లాలో కరువు సహాయక చర్యలు చేపట్టి రైతాంగాన్ని ఆదుకోవాలని..

# ప్రజాధనంతో లక్షల ఖర్చుతో టూర్లకు..!

## - శానిటేషన్ వర్కర్లకు అవస్థలు గాలికి..

**నంద్యాల విద్య, డిసెంబరు 13, ప్రభాతవార్త:** నంద్యాల మున్సిపాల్టీ పరిధిలో పలు వింతలు చోటు చేసుకుంటున్నాయి. మున్సిపాల్టీలోని రెండు లక్షల జనాభా ఉన్నప్పటికి చెత్తపన్ను ఇంటి పను న్ను కడుతున్నప్పటికి వర్కర్లకు చెత్తను సేకరించడానికి సరైన డస్ట్ బిన్లు లేవు. చెత్తను తీసుకెళ్లడానికి ఆటోలు లేవని ప్రజలు వాపోతున్నారు. కౌన్సిలర్లకు మాత్రం లక్షలు లక్షలు ఖర్చు పెట్టి టూర్లకు తీసుకెళ్లవచ్చు కాని శానిటేషన్ వర్కర్లు చెత్త సేకరించేందుకు డస్ట్ బిన్నులు, తోపుడు బండ్లు లేక వర్కర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్లాస్టిక్ సంచులతో గత సంవత్సర కాలంగా ఇబ్బందులు పడుతున్నామని కేవలం 2ప్లాస్టిక్ సంచులతో చెత్త సేకరించడం ఎలా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కార్మికులు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి శానిటేషన్ వర్కర్లకు డస్ట్ బిన్నులు, తోపుడు బండ్లు, పనిముట్లు అందేలా చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూద్దాం అంటున్న ప్రజలు. అభివృద్ధి అంటే ఇదేనా డస్ట్ బిన్నులు పోయి ప్లాస్టిక్ సంచులు రావడం అని కొందరు బహిరంగంగా విమర్శిస్తున్నారు. చెత్తపన్ను ప్రతి ఇంటి నుంచి వసూలు చేస్తున్నా ప్రభుత్వ ఖజానాకు చేరుతున్నాయో లేదా అన్న అనుమానాలు ప్రజలు వ్యక్తం చేయడం గమనార్హం. ఉన్నతాధికారులు ఇప్పుడైనా స్పందిస్తారో లేదో వేచి చూడాలి.



## ఏపీలో ఆడుదాం కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం

### - జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి

**నంద్యాల, డిసెంబరు 13, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ తాటిమాకుల రాహుల్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆంధ్రా టోర్నమెంట్ నంద్యాల జిల్లా కోచ్ అంబాసిడర్లకు ఆహ్వాన పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అంతర్జాతీయ స్థాయి, జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడాకారులకు ఆహ్వాన పత్రాలను అందజేశామన్నారు. షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడైన అర్షద్ అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనడం జరిగింది. బాల్ బ్యాడ్మింటన్, వాలీబాల్, క్రికెట్, ఖోఖో, ఐస్ స్కేటింగ్ క్రీడాకారులను అభినందించారు. భారత దేశ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గ్రామ సచివాలయస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఆడుదామనే పోటీలను నిర్వహించడం విశేషమన్నారు. కార్యక్రమంలో క్రీడాధికారి రాజుతోపాటు పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.



## కోడుమూరు అసెంబ్లీ గడ్డపై ఏజెండా.. ఎగిరేనో...!

**(మొదటి పేజీ తరువాయి ) :** చెందిన పలువురు ఎస్సీ అభ్యర్థులు అభ్యర్థిస్తున్నారు. వీరిలో ఇప్పటికే నియోజకవర్గ స్థాయిలో ప్రచారం చేస్తున్న సీనియర్ నాయకులు సి.హెచ్ మద్దయ్య, సంధ్య విక్రమ్‌కుమార్, మాజీ శాసన సభ్యులు మణిగాంధీ, మాజీ శాసన సభ్యులు ఎం.మదన్ గోపాల్ కూతురు గీతాశ్రీ, పరిగెల మురళీక్రిష్ణలు వైకాపా టిక్కెట్‌ను ఆశిస్తున్నారు. వీరిపై ఆ పార్టీలోని కీలక నేతలు ఇప్పటికే పలుదఫాలుగా విశ్లేషణలు, సర్వేలు చేస్తున్నాయి. ఈ విశ్లేషణలల్లో తెరపైకి ఎమ్మెల్యే సుధాకరా..లేకా వైకాపా సీనియర్ నేత మద్దయ్య, గీతాశ్రీ పేర్లపైనే ఆ పార్టీ మరో మారు సర్వే చేస్తున్నట్లు వినికిడి.

**కోడుమూరు టీడీపీ అభ్యర్థిగా కిరణ్మయి ..! :** నాలుగు దశాబ్దకాలంగా కోడుమూరు నియోజకవర్గంపై ఎగరని పసుపు జెండా ఈ సారీ 2024లో జరిగే ఎన్నికల్లో పాగా వేయడం ఖాయమని తెలుగుదేశం పార్టీ సాక్షాత్తు అధినేత నారా చంద్రబాబు నాయుడే ఈ స్థానంపై ప్రత్యేక గురిపెట్టినట్లు తెలుస్తోంది. ఈ మేరకు కర్నూలు జిల్లా టీడీపీ క్యాడర్‌లో ఎంతో సుధీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న కుటుంబంపై ప్రత్యేక సర్వే చేసింది. ఈ సర్వేలో కర్నూలు నగర మాజీ కార్పోరేటర్ లక్ష్మీదేవి కూతురు కిరణ్మయికి టిక్కెట్ ఇచ్చే ఆలోచన చెస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు ఇది వరకే ఆ కుటుంబంతో చంద్రబాబు, యువగళం నేత నారా లోకేష్‌లు పలుదఫాలుగా చర్చించినట్లు, ఆపార్టీలో నిర్వహిస్తున్న రాజకీయ విశ్లేషకులు కూడా కిరణ్మయి పేరునే ప్రస్తావించినట్లు తెలుస్తోంది. టీడీపీ అధిష్టానం నుంచే ఆశీస్సులు పొందిన కిరణ్మయి ఇప్పటికే కోడుమూరు నియోజకవర్గంలో ముమ్మరంగా పర్యటిస్తోంది. అంతే గాక నియోజకవర్గ స్థాయిలో ఉండే కీలక నేతల ఆశీర్వాదాలు కూడా తీసుకున్నట్లు తెలిసింది. ఏది ఎమైన ఈ సారీ కోడుమూరు అసెంబ్లీ స్థానంకు జరిగే ఎన్నికలు వైకాపా, టీడీపీ పార్టీల అధినేతలకు కోడుమూరు పైనే గురి పెడుతున్నట్లు తెలుస్తోంది.

## పదర..పదర...పదరా... అభివృద్ధికి 'అడుగు'లేస్తు పదరా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** పోయేప్పుడు సైతం ఒక హుందాతనం రావాలన్నా ఉద్దేశ్యంతోనే ఇంత ఖర్చుపెట్టి ముఖద్వారాలను నిర్మించామన్నారు. అనంతరం డిపోలో 1,32,31 వార్డు ప్రజలతో ముఖాముఖి ఏర్పాటుచేసారు. ఈ సందర్భంగా ఆయా వార్డు ప్రజలు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకరాగా ఆయన పరిశీలించి పరిష్కారం చూపుతూ అర్హత అన్నది కొలమానంగా చూసుకుని సమస్యను ఎవరు అడిగినా పరిష్కరించేందుకు సిద్దంగా ఉంటానన్నారు. అంతేగాని అర్హత లేనప్పటికి కొన్నికొన్నిసార్లు సాంకేతిక కారణాలవల్లకూడా అర్హతను కోల్పోయివుండవచ్చు అంతమాత్రానికి ఉద్దేశ్యపూర్వకంగా తాము లబ్దిదారుల జాబితానుంచి తొలగించినట్లు కాదన్న విషయాన్ని ప్రజలు గుర్తించుకోవాలన్నారు. ప్రతి పథకం రాజకీయాలకు అతీతంగా ఇస్తున్నామన్నారు. అభివృద్ధితో మారుతున్న డోన్ పట్టణాన్ని చూడాలని అందరూ ఇందులో బాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

**ఐటిఐలో ఆదునిక భవనం...ఓ అద్బుతం:**
ప్రభుత్వ ఐటిఐ విద్యార్థులకు హాస్టల్‌కోసం రూ.10కోట్లతో నిర్మిస్తున్న భవనం ఓ అద్బుతాన్ని తలపిస్తోందని మంత్రి అన్నారు. ఆదునిక పద్దతిలో నిర్మిస్తున్న హాస్టల్ గదులు, రీడింగ్‌రూం, డైనింగ్ హాల్‌ను ఎవరైనా చూస్తేనే తెలుస్తోందని అందుకోసం అందరూ అభివృద్ధిలో బాగస్వాములు కావాలన్నారు. జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పనులను వేగవంతం చేయడంతోపాటు తుదిదశకు చేర్చాలని సంబందిత అదికారులకు, కాంట్రాక్టర్లకు ఆదేశించారు. కొత్తభవనాల నిర్మాణం పూర్తి అయినవెంటనే పాదభవనాలను కూడా ఆదునీకరించాలని బుగ్గన సూచించారు. మరమ్మత్తులు శాంక్షనింగ్‌లో లేవని సూచించగా యుద్దప్రాతిపదికన ప్రతిపాదనలు తయారుచేస్తే నిదులను తక్షణమే విడుదల చేస్తామని ఆయన అప్పటికప్పుడు నిదుల మంజూరీని ప్రకటించారు.

**నడుస్తూనే అభివృద్ధి పనుల పరిశీలన:** రైల్వే స్టేషన్ రోడ్‌లో రూ.17కోట్లతో నిర్మిస్తున్న మోడరన్ మార్కెట్, సుమారు రూ.5 కోట్లతో నిర్మిస్తున్న క్లబ్ హౌజ్ నిర్మాణ పనులను బుగ్గన పరిశీలించారు. అన్ని భవనాల సముదాయాలను పరిశీలించేందుకు రోడ్డువెంట కాలిబాటనే ఆయన ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రోడ్డుపై వెళ్లే సామాన్యులతో సైతం ఆయన ముచ్చటించారు. ఈ సందర్భంగా ఛాయ్‌వాలా చేతులు కలుపుతూ ఇంతటి అభివృద్దిని తాము చూడలేదు...కలలోకూడా చూడలేమయ్యా అంటూ కొనియాడారు. అనంతరం ఓ స్వచ్చంద సంస్థ నిర్వాహకుడు సైతం మళ్లీ మీరే కావాలి అంటూ కరపత్రాన్ని అందించి అర్థించారు. అనంతరం జడ్పీ ఛైర్మన్ పాపిరెడ్డి, కర్నూలు నగరపాలకసంస్థ కమీషనర్ భార్గవ్ తేజాతో కలిసి పనులను పరిశీలించిన అనంతరం మున్సిపల్ ఆఫీస్‌ను సందర్శించి పనుల వేగవంతంపై సమీక్షను చేపట్టారు. మంత్రి వెంట మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్, ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, మీట్ కార్పోరేషన్ స్టేట్ ఛైర్మన్ శ్రీరాములు, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ రామచంద్రుడు, వైకాపా సీనియర్ నాయకులు టిఇ దినేష్‌గౌడ్, కురుకుంద హరిప్రకాష్, న్యాయవాది నాగభూషణంరెడ్డి, విశ్వనాథరెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ జాకీర్‌హుస్సేన్, వైస్ ఎంపిపి ఎర్రిస్వామి, మున్సిపల్ కౌన్సిలర్లు మల్లికార్జునరెడ్డి, దారా హరినాథరెడ్డి, ఆర్టి రమణ, సుమలత, సురేష్, బుర్రు శ్రీధర్, మేకల విమల, మేకల నాగరాజు, అశోక్, పాలుట్ల రఘురాం , పెద్దయ్య, ఇందిరానగర్ రంగస్వామి, డీలర్ క్రిష్ణ, కొండపేట మహేంద్రనాయుడు, వైఎస్ఆర్ రఫి, మేడా రఘు, దొరపల్లి చిరంజీవి, ఆర్టీసి అలేబాదు పెద్దరాజులు, క్వాలిటీ అబ్దుల్లా, మున్సిపల్ కమీషనర్, డిఎస్పీ, ఆర్‌డిఓ, తహశీల్దార్, సిఐ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కేంద్ర కరువు బృందం పర్యటన

**(మొదటి పేజీ తరువాయి ) :** పలు డిమాండ్లతో సిపిఐ జిల్లా నాయకులు నాగేంద్రయ్య, మండల కార్యదర్శి విరుపాక్షి, సిపిఎం నాయకులు హనుమంతు, బాలకృష్ణ, రంగస్వామిలు కేంద్ర కరువు బృందం అధికారులు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ పర్యటనలో సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జెడిఎ వరలక్ష్మి, పిడి అమర్‌నాథ్‌రెడ్డి, ఆర్డీఓ రామలక్ష్మి, తహశీల్దార్ కుమారస్వామి, ఎంపిడిఓ రాణెమ్మ, ఆలూరు ఏడిఎ సునీత, ఏఓ సురేంద్ర కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కుల రాజకీయం చేయొద్దు

**(మొదటి పేజీ తరువాయి ) :** ఆడబ్బులు ఎవరికని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. అదే విధంగా పట్టణంలో మౌలిక వసతులు లేవని, సీసీ రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థ సరిగాలేవని ఆయన తెలియజేశారు. తాను అధికారంలో ఉన్నప్పుడు అవుకు పట్టణంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఆయన ఒప్పుకుంటూ వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపిస్తే అవుకు పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిచేస్తానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్టీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటరమణనాయక్, తిక్కన్న, అవుకు మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ అరుణ్ కుమార్‌నాయక్, యూనిట్ ఇన్‌చార్జ్ దంతెల రమణ, తెలుగుయువత అధికార ప్రతినిధి ఎస్.వెంకటరాముడు నాయక్, బూత్ ఇన్‌చార్జ్ పురుకోస శ్రీను, తిరుమల నాయక్, జయ శివుడు, సాత్రి రాజు, షేక్షావలి, నీలి సాయి, బోయ జగన్, సుబ్బయ్య, సిద్దయ్య, ఓబులేసు, సూరి, మహేష్, టీడీపీ, జనసేన కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## అనధికార ఎరువులువిత్తనాలు అమ్మితే కఠినచర్యలు

**కొత్తపల్లి, డిసెంబర్13, ప్రభాతవార్త :** మండలంలో అనధికార ఎరువులు, విత్తనాలు అమ్మితే కఠినచర్యలు తప్పవని మండల వ్యవసాయఅధికారి కే.మహేష్ అన్నారు. ఆయన బుధవారం మండలంలోని గోకవరం రైతుభరోసా కేంద్రాన్ని తనిఖీచేసి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అనధికార ఎరువులు, విత్తనాలు అమ్మితే కఠినచర్యలు తప్పవన్నారు. పీయంకిసాన్ డబ్బులు పడని రైతులు ఈకేవైసి తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. రబీ సీజన్ లో పంటవేసిన ప్రతి రైతు పంటనమోదు చేసుకోవాలన్నారు. పంటనమోదు త్వరగా చేసి పంటనమోదు చేసిన ప్రతిరైతుకి ఈకేవైసి చేయించాలని రైతుభరోసా సిబ్బందికి సూచించారు. రబీ సీజన్ లో సాగుచేసిన పలురకాల పంటల వివరాలను క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతుభరోసా సిబ్బంది ఎంపీఈఓ ఎస్.ఇమ్రాన్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు పోస్టల్ ఉద్యోగుల నిరవధిక సమ్మె



**కర్నూలు, డిసెంబర్ 13, ప్రభాతవార్త:**
పోస్టల్ ఉద్యోగులు బుధవారం నుండి నిరవధిక సమ్మెను చేపట్టారు. పోస్టల్ జిల్లా నాయకుల ఆదేశాల మేరకు పోస్టాఫీస్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు 8గంటల పనితోపాటు అన్ని ప్రయోజనాలను అమలు చేయాలని బుధవారం రెండవ రోజు నిరవధిక సమ్మె కర్నూలు హెడ్ పోస్టాఫీస్ ఆవరణంలో జరిగింది. తపాల శాఖకు జీవమైన జిడిఎస్ వ్యవస్థ యొక్క దౌర్భాగ్యపు స్థితిని మోడీ పట్టించుకోవడం లేదని ఆయన తెలిపారు. కమలేష్‌చంద్ర కమిటీ జిడిఎస్‌ల భాగోగుల కోసం వేసినది అని ఆ కమిటీ రిపోర్టులే మూడు సంవత్సరాలు దాచిపెట్టిందని దానిని భహిర్గతం చేయటం కోసం ఏఐజిడిఎస్ యూనియన్ చేసిన కృషి వెలకట్టలేనిదని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కమిటీ నివేదిక లోని పని గంటల భారం తీసివేసి అందరికీ ఎనిమిది గంటల పని కల్పించాలి, 12,24,36 సంవత్సరాల సర్వీసు గల వారందరికి ఇంక్రీమెంట్లు , గ్రూప్ ఇన్సూరెన్స్ 1.50 నుండి 5లక్షలకు పెంచాలి, ఆచరణ సాధ్యం కాని టార్గెట్ పేరుతో ఉద్యోగులను వేధించడం మానాలని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న జిడిఎస్ ఉద్యోగులు ప్రవీణ్‌కుమార్, క్రిష్ణ, జగన్, శ్రీనువాసులు, రత్నమయ్య, మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ కంపెనీ ఏర్పాటు పై రైతులతో సమావేశం

**కొలిమిగుండ్ల, డిసెంబర్13, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలంలోని పెద్దవెంతుర్ల గ్రామ పరిసరాల్లో సోలార్ పరిశ్రమ ఏర్పాటు కోసం కంపెనీ ప్రతినిధులు బుధవారం సాయంత్రం రైతులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో హీరో సోలార్ కంపెనీ ల్యాండ్ మేనేజర్ దేవరాజు మాట్లాడుతూ సోలార్ పరిశ్రమకు రైతులు తమ భూములను అప్పగిస్తే ప్రతి ఏడాది కౌలు రూపంలో డబ్బులు వారికి చెల్లించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ భూములతోపాటు అవసరమైన ప్రైవేట్ భూములను లీజుకు తీసుకోవడానికి ప్రయతి న్నస్తున్నట్లు తెలిపారు. రైతుల ఆమోదంతో పెద్దవెంతుర్ల, కమ్మవారిపల్లె పరిసర ప్రాంతాల్లో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఒక ఎకరా విస్తీర్ణంలో 5మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిచేసే పరికరాలు అమర్చనున్నట్లు తెలిపారు. దీంతో సోలార్ పరి శ్రమ ఏర్పాటు పట్ల పెద్ద వెంతుర్ల గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల వాటర్ ట్యాంకును ప్రారంభించిన గుండం శేషిరెడ్డి

**బనగానపల్లె, డిసెంబర్13, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన వాటర్ టా ్యంక్‌ను వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి ప్రారంభించారు. ఈ పాఠశాలలో చదివిని పూర్వపు విద్యార్థి అయిన యూనియన్ బ్యాంకులో క్యాషియర్‌గా పనిచేస్తున్న మధు మరియు మిత్ర బృందం సొంత ఖర్చులతో విద్యార్థుల కోసం పాఠశాల వద్ద వాటర్ ట్యాంకు మరియు కుళాయిలను ఏర్పాటుచేశారు. మధు మిత్ర బృందం ఏర్పాటుచేసిన నూతన వాటర్ ట్యాంకును గుండం శేషిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం గుండం శేషిరెడ్డి మరియు గుండం నాగేశ్వరరెడ్డిలను శాలువలు, పూలమాలతో సత్కరించారు. గుండం శేషిరెడ్డి, గుండం నాగేశ్వరరెడ్డిలు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థుల తాగునీటి కోసం పైప్‌లైన్ నిర్మాణం కోసం సహకరించిన కావేటి వెంకట రాముడు మరియు పూర్వపు విద్యార్థి మధు మిత్రబృందాన్ని వారు అభినందించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని రాబోయే కాలంలో పూర్వపు విద్యార్థులు సేవా కార్యక్రమాలు నిర్వహించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఉపసర్పంచ్ శివకృష్ణ, జగదీశ్వరరెడ్డి, పుల్లారెడ్డి, వెంకటరాముడు, రాంబాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించండి

**ఆళ్లగడ్డ, డిసెంబరు 13, ప్రభాతవార్త:** అంగన్‌వాడీలకు ఉద్యోగభద్రత కల్పించాలని, అంగన్‌వాడీల సమస్యల పరిషా ్కరం కోసం ప్రభుత్వం నుండి స్పష్టమైన హామి వచ్చేవరకు పోరాడతామని ఎఐటియుసి యూనియన్, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ అంగన్‌వాడీ అండ్ హెల్పర్స్ నాయకులు సీతామహాలక్ష్మీ, వసుంధరాదేవి, సుమలత, పద్మ, తిరుపతమ్మ, జయమ్మ, శివపుల్లమ్మ, నాగేంద్రమ్మలు అన్నారు. బుధవారం ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయ అవరణంలో ఆళ్లగడ్డ, శిరివెళ్ళ, రుద్రవరం మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు, అయాలు భారీగా పాల్గొని శాంతియుత నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు ఉద్యోగభద్రత కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను తమకు కూడ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు, హెల్పర్లు సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి వారికి జీవిత భీమా అమలు చేయాలని కోరారు. అంగన్‌వాడీల సమస్యలు పూర్తిగ పరిస్కరించాలని లేనిపక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు రమణమ్మ, సునీత, సువర్ణ, శివలక్ష్మీ, రాజేశ్వరీ, హైమావతీ, రాధ, సుబ్బమ్మ, రాణి, ఆళ్లగడ్డ, రుద్రవరం, శిరివెళ్ల మండలాల పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, అయాలు, హెల్పర్లు తదిరులు పాల్గొన్నారు.

## జగనన్న పాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షం

**దేవనకొండ, డిసెంబరు 13, ప్రభాతవార్త :** సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడంతో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని ఎంపిపి భర్త లుముంబా, వైసిపి మండల కన్వినర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, జేసిఎస్ మండల కోఆర్డినేటర్ రాజారెడ్డి, వైసిపి మండల నాయకులు రామచంద్రలు అన్నారు. బుధవారం మండలంలోని వెలమకూరు గ్రామంలో రాష్ట్రానికి సిఎం జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని గ్రామ సచివాలయంలో నిర్వహించారు. ముందుగా సచివాలయంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరించి గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాల కింద గ్రామ సచివాలయ పరిధిలో రూ.14కోట్ల37లక్షలు లబ్ది పొందినట్లు తెలిపారు. రాష్ట్రానికి మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే అర్హులైన పేదలందరికి అన్ని సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల ముంగిట పాలన అందించి మధ్య దళారుల ప్రమేయం లేకుండ లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో నిధులను జమచేసిన ఘనత వైసిపి ప్రభుత్వంతోనే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రంగస్వామి, ఆంజనేయులు, వీరబద్రి, సోమన్న, రామాంజనే యులు, లక్ష్మన్న, చిన్నారెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటరీలు పాల్గొన్నారు.

## రెండవ రోజు అర్టీసి ఉద్యోగులు ధర్నా

**నందికొట్కూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త:** మేనేజింగ్ డైరెక్టర్‌కు ఇచ్చిన వినతి పత్రంలోని సమస్యలు వెంటనే పరిష్కారించాలని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోలు, యూనిట్లు మరియు నానాపరేషన్ యూనిట్లలో 12,13, తేదీలలలో నేషన్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎర్రబాడ్జీలు ధరించి విధులకు హాజరై భోజన విరామ సమయంలో గేట్ ధర్నాలు చేశారు. బుధవారం రెండవ రోజు జరిగిన ఈ కార్యక్రమంలో యూనిటీ నాయకులు మాట్లాడుతు ఈపీఎఫ్ మరియు సిపిఎస్‌పై ఆప్షన్ నిలుపుదల చేసి ఉద్యోగి ఎప్పుడైన ఆప్షన్ ఇచ్చుకునే వెసులుబాటు కల్పించాలి, ఆర్‌పిఎస్ 2017ఆరియర్స్ ఉద్యోగులందరికి ఒకే సారి చెల్లించి తద్వారా ఈపీఎఫ్ 95కు చెల్లింపులు చేసుకొని హాయ్యర్ పెన్సన్ పొందుటకు ఏర్పాటు చేయాలి, నెలలు తరబడి పెండింగ్‌లో ఉన్న అపిల్స్‌ను సానుకూలంగా పరిష్కారించి ఉద్యోగులకు న్యాయం చేయాలి, మెడికల్ లీవ్‌లో ఉన్న ఉద్యోగులందరికి ప్రభుత్వ నిభంధనల మేరకు వేతనం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలి, ప్రభుత్వ నిభంధనలతో సంభంధంలేకుండా సంస్థ నిభంధనల మేరకు ప్రమోషన్లు ఇవ్వాలి, గ్యారేజీలో ఖాళీలను ప్రమోషన ద్వారా రిక్రూట్మెంట్ ద్వారా భర్తీ చేయాలి, వినతి పత్రంలో ఇచ్చిన 59 సమస్యల పరిష్కారం కోరుతూ సెంట్రల్ కమిటీ నిర్ణయం మేరకు ధర్నాలు చేస్తున్నట్లుగగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో సెక్రటరీ వై.డి.ఆర్.స్వామి, రీజినల్ కమిటీ మెంబర్స్ సుధాకర్, శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం విక్రయదారుడు అరెస్టు

**తుగ్గలి, డిసెంబరు 13, ప్రభాతవార్త :** అక్రమంగా మద్యం కలిగియున్న విక్రయదారుడు మార్లెళ్ల ఈడిగ వెంకటేశ్వర్లు గౌడ్‌ను పెండేకల్ ఆర్ఎస్ రైల్వే బ్రిడ్జి వద్ద అరెస్టు చేయడం జరిగిందని తుగ్గలి ఎస్ఐ మల్లికార్జున తెలిపారు. ముందుగా రాబట్టిన సమాచారం మేరకు పెండేకల్ ఆర్ఎస్ వద్ద మాటు వేసి అతనిని పట్టుకోవడం జరిగిందని తెలిపారు. అతని వద్ద నుండి కర్ణాటక రాష్ట్రానికి చెందిన 80ఒరిజినల్ చాయిస్ విస్కీ 90ఎంఎల్ బాటిళ్లను స్వాధీనం చేసుకుని అతనిని రిమాండ్ నిమిత్తం పత్తికొండ కోర్టుకు తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## ఉచితంగా వికలాంగుల పరికరాలు

**మద్దికెర, డిసెంబరు 13, ప్రభాతవార్త :** మండలంలో ఉన్నటువంటి వికలాంగులకు నీతి అయోగ్ వారి సౌజన్యంతో వికలాంగులకు జనవరి నెలలో ఉచితంగా పరికరాలు పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపిడిఓ నరసింహమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16వ తేదీ శనివారం ఉదయం 10గంటల నుండి సాయంకాలం 5గంటల వరకు పరికరాలు కావలసిన వారు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. వారి వెంట సదరం, ఆధార్, రేషన్ కార్డు నకులు తీసుకొస్తే పేరు నమోదు చేయడం జరుగుతుందన్నారు. కావున మండలంలో ఉన్న వికలాంగులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## జలజీవన్ ద్వారా ప్రతి ఇంటికి నీటి కనెక్షన్లు

**ఆదోని రూరల్, డిసెంబరు 13, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రతి కుటుంబానికి మంచినీటి సదుపాయం కల్పించాలనే సంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్రమోడీ జలజీవన్ మిషన్ ద్వారా నీటి సరఫరా చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని బిజెపి అసెంబ్లీ కోకన్వీనర్ నాగరాజుగౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు న్యాయవాది లోకేష్ కుమార్, ఓబిసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డే శ్రీనివాసులు అన్నారు. బుధవారం వికసిత్తు భారత్ సంకల్పయాత్ర 10వ రోజు కార్యక్రమం మండల పరిధిలోని సుల్తాన్‌పురం, మంత్రికి గ్రామాల్లో జరిగింది. ముందుగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలకు లబ్దిదారుల వివరాలను తెలియజేస్తారు. ప్రతి కుటుంబంలో కూడా కేంద్ర పథకాల లబ్దిదారులు వున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కోసిగయ్య, ఉషారాజ్, రాజేష్, శేఖర్ వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## కేరళ అందాలు తిలకించేందుకు వెళ్లిన మున్సిపల్ కౌన్సిల్ బృందం

**ఆత్మకూరు డిసెంబర్13, ప్రభాతవార్త:** పర్యావరణం పకృతి అందాలు తిలకించాలంటే కేరళకు బయలు దేరాల్సిందే. నల్లమల అందాలతో పాటు ఆహ్లాదకరమైన వాతవరణం పకృతి వడిలో చేరే పర్యావరణం తిలకించే విదంగా ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిల్ బృందం బయలుదేరింది. మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఏ రషీదు ఆధ్వర్యంలో ఈ విహారయాత్రను కొనసాగించారు. కేరళ ప్రాంతంలో ఉండే పర్యటక రంగంను చూసేందుకు పలు వార్డు కౌన్సిలర్లు ఎంతో ఉత్సహంగా ముందుకు వెళ్లారు. అయితే కొందరు ఈ విషయంను జీర్ణించుకోలేక ఒకే సారి 21మంది కౌన్సిలర్లు కలసి కట్టుగా బయలు దేరడంతో కొందరు రాజకీయ కొనంలో ఆలోచన చేస్తూ వీరందరిని తప్పుదొవ పట్టించే విదంగా ప్రచారం కొనసాగిస్తున్నారు. ఒకే మాటపై ఒకే తీరుగా ఉండే విదంగా వార్డు కౌన్సిలర్లు ముందుకు వెళ్తున్న నేపథ్యంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు దాటి ఐదో సంవత్సరంలోకి అడుగు పెట్టే సమయంలో ఎన్నికల సమయం అసన్నం కావడంతో కొందరు నాయకులు, ప్రజాప్రతినిధులు రాజకీయంగా ఆలోచనలు కొనసాగిస్తున్నారు. ఆపోహాలు మానుకోండి అంటూ మున్సిపల్ కౌన్సిలర్లు సూటిగా సమాదానం చెప్పారు. కర్నాటక, కేరళ, పలు పర్యటక కేంద్రాలను సందర్శించేందుకే ఈ యాత్రను కొనసాగించిన్నట్లు తెలసింది. ఈ విహారయాత్రలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ రాజగోపాల్, కౌన్సిలర్లు కురుపాటి విజయ్‌చౌదరి, సుల్తాన్, ప్రకాష్‌రావు, సుందరావు, బోర్‌వెల్ రహిమాన్, మిట్టకందాల మహ్బొతుల్లా, మారుబోతుల విజయ్, శంకర్, షఫివుల్లా, మీర్ మహ్మద్‌హుసేన్, రంగస్వామి, హరిప్రసాద్‌తో పాటు మరికొందరు వైసిపి జిల్లా నాయకులు తిమోతి, షాకీర్, ముర్తుజా, శాలి పైల్వాన్, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే భవిష్యత్‌కు గ్యారెంటీ

**- పైపాలెంలో బాబుష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం**

మిడుతూరు, డిసెంబర్13, ప్రభాతవార్త; టీడీపీ అధినేత చంద్రబాబునాయుడితోనే ప్రజల భవిష్యత్‌కు గ్యారెంటీ ఉంటుందని టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జయసూర్య, టీడీపీ కన్వీనర్ ఖాతా రమేష్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని పైపాలెం గ్రామంలో నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గౌరువెంకటరెడ్డి, నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి ఆదేశాల మేరకు బాబుష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి చంద్రబాబునాయుడు ప్రకటించిన మినీ మ్యానిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుని చంద్రబాబునాయుడిని సీఎంను చేసుకుందామని పిలుపునిచ్చారు. రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, ఖాతా రమేష్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మానపాటి వెంకటేశ్వర్లు, కురువ వెంకటేశ్వర్లు, శివకుమార్, వెంకటయ్య, రంగస్వామి, రామ్‌మద్దిలేటి, దేవన్న తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు వేతనాలు పెంచేవరకు నిరవధిక సమ్మె

**ఆస్పరి, డిసెంబరు 13, ప్రభాతవార్త :** అంగన్‌వాడీలకు వేతనాలు పెంచే వరకు నిరవధిక సమ్మె ఆగదని ఏఐటియుసి మండల కార్యదర్శి కృష్ణమూర్తి, సిఐటియు మండల కార్యదర్శి రామాంజనేయులు అన్నారు. మండల కేంద్రమైన ఆస్పరిలో సిఐటియు, ఏఐటియుసి ఆద్వర్యంలో అంగన్‌వాడీలు రెండోరోజు బుధవారం నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమం ఏఐటియుసి మండల అధ్యక్షులు చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడిలకు తెలంగాణ కన్నా అదనంగా రూ.1000లు జీతాలు ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీలకు వేతనాలు పెంచే వరకు నిరవధిక సమ్మె విరమించే ప్రసక్తే లేదన్నారు. ఎన్నికల ముందు జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీ అక్క, చెల్లెమ్మలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం రూ.26వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలు ఇవ్వాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్‌గా మార్చాలని, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, హెల్పర్లకు ప్రమోషన్, డ్యుటీలో చనిపోయిన వారికి వారి కుటుంబంలో ఉద్యోగం కల్పించి టిఏ, డిఏలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి హనుమంతు, మండల నాయకులు బాలకృష్ణ, ఏఐటియుసి మండల గౌరవ అధ్యక్షులు హనుమంతు, రైతుసంఘం నాయకులు రంగస్వామి, అంగ న్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకురాలు ఈరమ్మ, ప్రమీళమ్మ, సరోజమ్మ, విశ్వకుమా రి, పద్మ, శ్రీదేవి, విజయలక్ష్మి, చిట్టెమ్మ, గీతావాణి, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రవి, తాయన్న, శివ పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలు తగిలి వరిగడ్డి ట్రాక్టర్‌కు నిప్పు



**హొళగుంద, డిసెంబరు 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వన్నూరు కొట్టాల గ్రామ సమీప పొలాల్లో విద్యుత్ తీగలు తగిలి వరిగడ్డి ట్రాక్టర్‌కు నిప్పు అంటుకోవడంతో వరిగడ్డి కాలి బూడిదైంది. హొళగుంద గ్రామానికి చెందిన రైతులు కుమారస్వామి, వీరేష్‌లు పొలం నుండి వరిగడ్డిని ట్రాక్టర్‌లో తీసుకొస్తుండగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తగిలి వరిగడ్డికి మంటలు వేగంగా వ్యాపించాయి. వెంటనే ట్రాక్టర్ డ్రైవర్ గమనించి ట్రాక్టర్ ట్రాలీ లిఫ్ట్‌ను ఎత్తి గడ్డివా మును కిందకు వేశాడు. దీంతో ట్రాక్టర్ ట్రాలీకి కొంతమేర కాలింది. వరిగడ్డి మాత్రం మొత్తం కాలి బూడిదైం దని రైతులు తెలిపారు. రూ.20వేల నుండి రూ.25వేల వరకు నష్టం వాటిల్లినట్లు రైతులు వాపోయారు.

## అంగన్‌వాడీల సమ్మెకు టిడిపి మద్దతు

**బండిఆత్మకూరు, డిసెంబరు 13, ప్రభాతవార్త:** మండలంలోని తహాశీల్దార్ కార్యాలయం నందు ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ వెల్ఫేర్ సిఐటియు మండల నాయకులు, కార్యకర్తల యూనియన్, అంగన్‌వాడీల డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహాశీల్దార్ రవికుమార్‌కు అందజేశారు. రెండవ రోజు అంగన్‌వాడీల సమ్మెకు మండల టిడిపి నాయకులు జాకీర్‌ఖాన్, మల్లేశ్వర్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి, మాజీ సర్పంచ్ నందయ్యలు మద్దతు తెలిపి ధర్నాలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లు పరిస్కరించాలని టిడిపి హయాంలో అంగన్‌వాడీలకు జీతాలు పెంచామన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కేవలం పథకాలక మాత్రమే డబ్బులు వేస్తున్నారని ఉద్యోగులకు వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించడంలో విఫలమయ్యారన్నారు. జగన్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ కంటే అదనంగా రూ.1000లు ఇస్తామని ఇచ్చిన హామి ఎందుకు అమలు చేయలేదన్నారు. త్వరలో టిడిపి ప్రభుత్వం వస్తుందని అంగన్‌వాడీల సమస్యలు మా నాయకుడు చంద్రబాబు పరిష్కరిస్తారన్నారు. ఏపీ అంగన్‌వాడీ వర్కర్లు అండ్ వెల్ఫేర్ యూనియన్ సిఐటియు మండల కమిటీ అధ్వర్యంలో రెండవ రోజు సమ్మె నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ నాయకురాలు వెంకటరవణమ్మ, ఆనందమ్మ, శ్యామలమ్మ, వసంతమ్మలు మాట్లాడుతూ న్యాయపరమైన డిమాండ్లన నెరవేర్చాలని కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత టిఏ, డిఏ బిల్లులు లబ్దిదారులకు నాణ్యమైన సరుకులు, టిటైర్డుమెంట్ బినిఫిట్ సౌకర్యాలపై ప్రభుత్వం స్పందించేవరకు సమ్మె నిర్వహిస్తామని తెలిపారు. ఆశావర్కర్ల యూనియన్ మండల నాయకులు నాగలక్ష్మి, అరుణ, వెంకటమ్మ, మరియమ్మలు సమ్మెకు మద్దతు తెలిపారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు రత్నమయ్య, రాజు, అంగన్‌వాడీ కార్యకర్తలు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ఆంజనేయస్వామి రథోత్సవం

**సుంకేశ్వరి(మంత్రాలయం), డిసెంబర్ 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సుంకేశ్వరి గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి రథోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. కార్తీక మాసం పూజల సందర్భంగా ప్రతి సంవత్సరం గ్రామంలో ఆంజనేయస్వామి రథోత్సవం లాగడం ఆనవాయితీగా వస్తోంది. ఈ వేడుకల్లో భాగంగా ఉదయం నుండే ఆంజనేయస్వామికి అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కులమతాలకతీతంగా భక్తులు ఈ వేడుకల్లో పాల్గొని ఆంజనేయస్వామికి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం అశేష భక్తులమధ్య మంగళవాయిద్యాలు, మేళతాళాలు, గొరవయ్యల నృత్యాలు, డోళు బాజాల శబ్దాల మధ్య శ్రీ ఆంజనేయస్వామి రథోత్సవం ఘనంగా జరిగింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా మాధవరం ఎస్ఐ కిరణ్‌బాబు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో సర్పంచ్ ముక్కరన్న, ఉప సర్పంచ్ లక్ష్మి, మాజీ ఎంపిటిసి రఘునాథ్‌రెడ్డి, అంజినప్ప అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి

**ఆలూరు, డిసెంబరు 13, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని బిజెపి ఆలూరు అసెంబ్లీ కన్వీనర్ డిఎం వెంకటరాముడు, కోకన్వీనర్ అంబన్న, జిల్లా ఉపాధ్యక్షులు సుధాలు డిమాండ్ చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ సూచనలతో బుధవారం ఆలూరు అసెంబ్లీలో ఆరు మండలాల అధ్యక్షుల ఆద్వర్యంలో బిజెపి కార్యాలయం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా బయలుదేరి నిరసన తెలిపి తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి అడ్వకేట్ సావిత్రి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ కోటి యాదవ్, పార్లమెంట్ విస్తారక్ గోపాలకృష్ణ శర్మ, జిల్లా సెక్రటరీ కాశమ్మ, సీనియర్ నాయకులు రాఘవేంద్ర స్వామి, హొళగుంద మండల అధ్యక్షుడు ప్రసాద్, దేవనకొండ మండల అధ్యక్షుడు రవికుమార్, ఆస్పరి మండల అధ్యక్షుడు నరసప్ప, ఆలూరు మండల అధ్యక్షుడు తలారి గాదిలింగ, చిప్పగిరి మండల అధ్యక్షుడు పరంధామ, ఆలూరు, ఆస్పరి, మాజీ మండల అధ్యక్షులు మల్లికార్జున, వీరేష్, దేవనకొండ ప్రధాన కార్యదర్శి కిరణ్, జిల్లా కిషన్ మోర్చ ప్రధాన కార్యదర్శి రామలింగ, బసవ తదితర బిజెపి కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మహిళలు నైపుణ్యంతో ఉపాధిని సాధించాలి..

**దొడ్డిబెళగల్(కోసిగి), డిసెంబరు 13, ప్రభాతవార్త :** మహిళలు తమ వృత్తిలో నైపుణ్యం సాధించి ఉపాధిని పొందాలని, వలసలు వెళ్లకుండా ఈలాంటి ఉపాధితో రాణించాలని రిలయన్స్ ఫౌండేషన్ అధికార ప్రతినిధి రేఖ అన్నారు.. బుధవారం మండల పరిధిలోని దొడ్డిబెళగల్ గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్, ఆర్డీప్ సంస్థల ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్‌కు సంబందించిన పనిముట్లను ఉచితంగా పంపిణీ చేసారు.. ఈ సందర్భంగా రేఖ మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో మహిళలు స్వయం ఉపాధిలో రాణించి కుటుంబాలను పోషించే స్థాయికి ఎదిగాలన్నారు.. కుటుంబంపై ఆర్థిక భారం తగ్గించడానికి వలసలు వెళ్లకుండా ఇక్కడే ఉపాధిని ఎంచుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నారు.. ముఖ్యంగా కుటుంబాలకు అండగా ఉంటూ నైపుణ్యాలను పెంపొందించుకుని గ్రామంతో పాటు మండలం అభివృద్ధి చెందేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆదర్శంగా నిలువాలని, ఇందుకోసం అవగాహనతో పాటు శిక్షణా కార్యక్రమాలను రిలయన్స్ ఫౌండేషన్, ఆర్డీప్ సంస్థలు ఎప్పుడు సేవలను అందించేందుకు సిద్దంగా ఉంటాయని తెలిపారు.. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్, ఆర్డీప్ సంస్థల కార్యకర్త భీమేష్, గ్రామ సర్పంచ్ పద్మమ్మ, మాజీ సర్పంచ్ దొడ్డి నరసన్న, విఆర్ఏ హేమంతు, మహిళా టైలర్లు, తదితరులు పాల్గొన్నారు..

## క్రీడల నిర్వహణ పట్ల కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించండి



**ఉయ్యాలవాడ, డిసెంబర్13, ప్రభాతవార్త:** మండల పరిధిలో ఉన్నటువంటి మండల పరిపాలన అధికారి కార్యాలయం నందు ఆడుదాం ఆంధ్రా అనే కార్యక్రమాన్ని బుధవారం మండల పరిషత్ అధికారి ఉమామహేశ్వరరావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలో ఉన్నటువంటి యువతీ, యువకులు క్రీడల్లో మంచి నైపుణ్యం కలిగి ఉండి సరైన అవకాశాలు రాక చాలా మంది బాధపడుతుండడం మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి యువకుల ప్రతిభను దేశానికి చాటిచెప్పడానికి, వారికి మంచి జీవితాన్ని కల్పించడానికి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహిచండం జరిగిందని ఆయన తెలిపారు. ఈనెల 15వ తేది నుండి 19వ తేది వరకు సచివాలయాల్లో క్రీడల పై ఆసక్తి ఉన్నవారు క్రికెట్, ఖోఖో, టెన్నిస్, బ్యాడ్మింటన్ వంటి ఆటల్లో యువతీ, యువకులు దరఖాస్తు చేసుకునే విధంగా పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తెలియజేయాలని ఆయన సూచించారు. 11 సచివాలయాల్లో పురుషులు 822 మంది, మహిళలు 266 మంది క్రీడాకారులు ఉన్నట్లు ఆయన తెలిపారు. 20వ తేది నుంచి 26వ తేది వరకుక్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ స్కూల్ దుస్థితి పై ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఆవేదన వ్యక్తం

**బేతంచెర్ల, డిసెంబర్13, ప్రభాతవార్త:** స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాలలో నెలకొన్న దుస్థితిని చూసి జిల్లా ఎస్సీ, ఎస్టీ కమిటీ మెంబర్ సలోమి బుధవారం ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో బోధనేతర సిబ్బంది విధుల్లో ఎస్సీ కులానికి చెందినవారు పనిచేయడం జరుగుతుందన్నారు. వంట చేసేవారు వారికి సహాయకులుగా పనిచేసేవారు తెల్లవారుజామున విధులకు హాజరుకావాల్సి వస్తుందని హాస్టల్‌లో భోజనం చేస్తే ఎస్‌వో అబీదాబేగం అడ్డుకుంటుందని ఆవేదన వ్యక్తం చేసినట్లు ఆమె తెలిపారు. అంతేకాకుండా తాము ఎస్సీ కులానికి చెందినవారమవ్వడంతో రాత్రివేళల్లో వండుకున్నటువంటి అన్నాన్నే తెచ్చుకుని విధుల సమయంలో తినాలని తమ పట్ల వివక్షత చూపుతుందని కులం పేరుతో ఇబ్బంది పెడుతుందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేసినట్లు ఆమె తెలిపారు. అలాగే పాఠశాలలోని విద్యార్థినిలకు తగినంత ఆహారం అందించడంలేదని స్వయనా తాను స్టోర్ రూమ్‌లో పరిశీలించగా 230 మంది విద్యార్థినిలు ఉంటే కేవలం కిలో కిలో మాత్రమే కూరగాయలు ఉన్నాయని ఇవి ఏవిధంగా విద్యార్థినిలకు వండిపెడతారో తెలియదన్నారు. ఇలా విద్యార్థినిలు, బోధనేతర సిబ్బందిని ఎస్‌వో వేధించడం జరుగుతుందని ఏదైనా ప్రశ్నిస్తే తాను అన్ని చూశానని ఎవరు ఏమి చేయలేరని బెదిరింపులకు గురిచేస్తున్నట్లు తన విచారణలో తేలినట్లు ఆమె తెలిపారు. అన్ని విషయాలతో కూడిన నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామని ఆమె తెలిపారు.

